నిత్యాన్నదానానికి రూ.8 లక్షల విరాళం



దాత దంపతులకు సత్యదేవుని చిత్రపటం, ప్రసాదం అందజేస్తున్న ఈఓ చక్రధరరావు

అన్నవరం: స్థానిక సత్యదేవుని దేవస్థానంలో నిత్యాన్నదాన పథకానికి నూజీవీడుకు చెందిన దాత సత్యసారథి, వైజయంతి దంపతులు సోమవారం రూ.8 లక్షలను విరాళంగా సమర్పించారు. ఈ మొత్తంపై వచ్చే వడ్డీతో ఏటా అక్టోబర్ 28న దాత దంపతుల పేరుపై అన్నదానం చేయాలని కోరారు. వీరికి సత్యదేవుని చిత్రపటం, ప్రసాదం, అన్నదానం బాండ్‌లను దేవస్థానం ఈఓ నల్లం సూర్యచక్రధరరావు అందజేశారు.

చూసెళ్లారంతే..



పడమటిపాలెంలో తుపానుకు కూలిన ఇంటి వద్ద తాడి స్వామిబాబు

ఇతని పేరు తాడి స్వామిబాబు. మలికిపురం మండలం పడమటిపాలెం గ్రామం. కూలి పని చేసుకుంటాడు. అర్నబ్ తుపాను దాటికి అతని తాటాకిల్లు కూలిపోయింది. ఇతని కుమార్తె 8 నెలల గర్భిణి. ఆమెను తీసుకుని భార్య వేరే అద్దె ఇంటికి వెళ్లారు. నేటికీ కూలిపోయిన ఇంటికి సాయం లేదు. కనీసం బియ్యం కూడా ఇవ్వలేదు. అధికారులు చూసి వెళ్లారంతే..

భయం భయంగా..



కేశనపల్లిలో దెబ్బతిన్న ఇంటి వద్ద యర్రంశెట్టి వెంకటలక్ష్మి

ఈమె పేరు యర్రంశెట్టి వెంకటలక్ష్మి. మలికిపురం మండలం సముద్ర తీరంలోని కేశనపల్లి గ్రామం. అర్నబ్ తుపాను రాత్రి ఆమె ఇంటిపై కొబ్బరి చెట్టు పడి పైకప్పు పూర్తిగా పడైంది. ఇంటి లోపలి గోడలు బీటలు వారాయి. భయంతోనే అదే ఇంట్లో నివాసం ఉంటున్నారు. మరో తుపాను హెచ్చరికల నేపథ్యంలో పైన అప్పు చేసి కొనుక్కున్న బరకం కప్పుకొన్నారు. కనీసం నిత్యాసరాలు కూడా ఇంకా అందలేదని ఆమె వాపోతున్నారు.

పక్కింట్లో తలదాచుకుని..



తుపానుకు కూలిపోయిన ఇంటి వద్ద ఓగూరి రత్నకుమారి

ఈమె పేరు ఓగూరి రత్న కుమారి. సముద్ర తీరంలోని మలికిపురం మండలం పడమటిపాలెం గ్రామం. తుపాను రోజు రాత్రి ఆమె ఇళ్లు కూలిపోయింది. అర్ధరాత్రి పిల్లతో పక్కింటికి వెళ్లి తలదాచుకుంది. ఇప్పటికీ అక్కడే ఉంటున్నారు. అధికారులు వచ్చి ఫొటోలు తీసుకువెళ్లారు. నేటికీ బియ్యం, పప్పులు కూడా ఇవ్వలేదు. ఇంటి పరిహారం సంగతే లేదు.

కానికరం లేదా బాబూ!

గూడు చెదిరింది.. పండించిన కష్టం నీటిపాలైంది.. చెట్టూచేమా దూరమైంది.. విద్యుత్ వ్యవస్థ నేలకొరిగింది.. చివరికి చీకటి రోజులు తెచ్చింది.. ఉపాధి లేక ప్రతి జీవికి కష్టం మిగిలింది.. ఇన్ని అవస్థల మధ్య కొట్టుమిట్టాడుతున్న బాధితులను ఆదుకోవాల్సిన చంద్రబాబు ప్రభుత్వం కనికరం చూపక పోవడం సర్వత్రా విమర్శలకు తావిస్తోంది.

- తుపాను బాధితులకు కానరాని సాయం
- గూడు చెదిరినా పైసా విదల్చని ఫైనం
- పంటలు పాడైనా పరిహారానికీ మొండిచేయి
- కన్నీటి పర్యంతం అవుతున్న ప్రజలు

మలికిపురం: అర్నబ్ తుపాను కోనసీమను అతలాకుతలం చేసింది. ముఖ్యంగా రాజోలు దీవికి కన్నీళ్లు మిగిల్చింది. ఆ వెంటనే మురసు తుపాను ధాటికి భారీ వర్షాలు మళ్లీ కుగదీశాయి. ఎందరికో ఉపాధి దూరమైంది. ఇల్లు కూలి నిరాశ్రయులుగా మార్చింది. ఇది జరిగి 20 రోజులు గడుస్తున్నా కూటమి సర్కారు తుపాను బాధితులను కనీసం పట్టించుకోవడంలేదు. బాధితులను లెక్కించడమే కానీ.. సాయం అందించడ లేదు. తుపాను ప్రభావానికి రాజోలు నియోజకవర్గంలో సుమారు 10 వేల పైబడి గృహాలు దెబ్బతిన్నాయి. ఇందులో తాటాకిళ్లు, పెంకుటిళ్లు, డాబాలు కూడా ఉన్నాయి. ఇంకా కొన్ని గ్రామాల్లో లెక్కలు వేయలేదని అధికారులు చెబుతున్నారు. కొబ్బరి చెట్లు ఇళ్లపై పడడంతో పాటు గాలులకు నివాస గృహాలు దెబ్బతిన్నాయి. పశువుల పాకలు ఎగిరిపోయాయి. కొబ్బరి, ఇతర ఉద్యాన చెట్లు సంగతి పక్కన పెడితే తుపాను వచ్చి సుమారు 20 రోజులు దాటినా, ఇప్పటికీ వారికి ఎటువంటి సాయం అందించలేదు. ఇక సఖినేటిపల్లి, మలికిపురం మండలాల్లో మొత్తం 47 గ్రామాలకు గాను సముద్ర తీరంలో ప్రాంతంలో గొల్లపాలెం, తూర్పుపాలెం, కేశనపల్లి, పడమటిపాలెం, శంకరగుప్తం, చింతలమోరి, కేశవదాసుపాలెం, అంతర్వేదికర, అంతర్వేది దేవ స్థానం, పల్లిపాలెం గ్రామాలు ఉన్నాయి. ఇక్కడ ప్రతి తెల్ల రేషన్ కార్డుదారునికి 50 కిలోల బియ్యం, కిలో కందిపప్పు, ఆయిల్, చక్కెర, ఉల్లిపాయలు, బంగాళదుంపలు ఇస్తామని ప్రకటించారు. ఇప్పటికీ సగం మందికి కూడా అందించలేదు. ఇదిగో అదిగో అంటున్నారు. అలాగే రాజోలు మండలంలో 16 గ్రామాలతో పాటు మలికిపురం, సఖినేటిపల్లి మండలాల్లో సముద్ర తీర ప్రాంతాలకు వెలుపల ఉన్న మరో 53 గ్రామాల ప్రజలకు తెల్ల రేషన్‌కార్డు కలిగిన కుటుంబాలకు కేవలం పది కిలోల బియ్యం ఇస్తామని అన్నారు. ఇంకా ఇవ్వలేదు. వాస్తవానికి ఈ కుటుంబాలు కూడా తుపాను ధాటికి తీవ్రంగా దెబ్బతిన్నవే. అయినా కూడా నేటికీ కనీస సాయం అందించలేదు. ఆయా గ్రామాల్లో బాధితులను తరికిస్తే వారి వేదన వర్ణనాతీతంగా ఉన్నాయి.

కళ్ల ముందు కదలాడుతోంది



అర్నబ్ తుపాన్ ధాటికీ తీవ్రంగా దెబ్బతిన్నాం. ఆ కాళరాత్రి ఇప్పటికీ కళ్ల ముందు కదలాడుతోంది. ఇంటిపై చెట్లు పడి కూలిపోవడంతో పిల్లలతో వేరే వాళ్ల ఇంటికి వెళ్లిపోయాం. మేం పేదవాళ్లం. ఇళ్లు కట్టుకోలేం. ప్రభుత్వం నేటికీ తమను కనికరించడం లేదు. ఎటువంటి సాయం చేయలేదు.

-యడ్ల సుశీల, పడమటిపాలెం, మలికిపురం మండలం

బరకం వేసి..



తుపానుకు పెంకుటిల్లు పూర్తిగా ఎగిరిపోయింది. వారం రోజుల పాటు ఇళ్లంతా తడిసిపోయింది. తిరిగి వర్షాలు అంటున్నారు. ప్రభుత్వం ఇంటికి సాయం చేయలేదు. రూ.10 వేలు అప్పు చేసి బరకంతో ఇల్లు బాగు చేసుకున్నాం. ఇటువంటి తుపాను గతంలో చూడలేదు. ప్రభుత్వం ఆదుకోవాలి.

- నల్లి సుమతి, తూర్పుపాలెం

ఉత్సాహంగా ఫెన్సింగ్ చాంపియన్‌షిప్

బాలాజీచెరువు (కాకినాడ సిటీ): ఫెన్సింగ్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో కాకినాడలో 13వ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీనియర్ బాలుర, బాలికల ఫెన్సింగ్ చాంపియన్ షిప్ 2026-27 పోటీలు నిర్వహించారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి క్రీడాకారులు పాల్గొని తమ నైపుణ్యాన్ని ప్రదర్శించారు. స్థానిక లక్ష్య ఇంటర్నేషనల్ స్కూల్‌లో నిర్వహించిన ఈ పోటీలకు ముఖ్య అతిథులుగా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ వై.చైతన్య మురళి, ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ ఎన్.శేషారెడ్డి, ఫెన్సింగ్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ ప్రెసిడెంట్ ఎన్.సుగుణా రెడ్డి హాజరయ్యారు. రిఫరర్‌గా రమకాంత్, మిశ్రా లోకేష్ (ఢిల్లీ) వ్యవహరించారు.



ఫెన్సింగ్ పోటీలో తలపడుతున్న క్రీడాకారులు

విజేతలు వీరే..

పురుషుల ఫాయిల్ విభాగంలో పశ్చిమగోదావరి బంగారు, తూర్పుగోదావరి రజత, ప్రకాశం, కర్నూలు కాంస్య పతకాలు సాధించాయి. మహిళల ఫాయిల్ విభాగంలో పశ్చిమగోదావరి బంగారు, తూర్పుగోదావరి రజత, విజయనగరం, గుంటూరు కాంస్య పతకాలు సాధించాయి. ఏపీ పురుషుల విభాగంలో కర్నూలు బంగారు, విశాఖ రజత, పశ్చిమగోదావరి, విజయనగరం కాంస్య పతకాలు గెలుచుకున్నాయి. ఏపీ మహిళల విభాగంలో కర్నూలు బంగారు, చిత్తూరు రజత, కృష్ణా, తూర్పుగోదావరి కాంస్య పతకాలు సాధించాయి.

ఈతకు వెళ్లి.. శవమై తేలి



చెరువు నుంచి బాలుడిమృతదేహాన్ని తీసుకువస్తున్న దృశ్యం

ప్రత్తిపాడు/ ప్రత్తిపాడు రూరల్: ఈతకు వెళ్లిన ఓ బాలుడు శవమై తేలాడు. ప్రత్తిపాడు పోలీసుల కథనం ప్రకారం.. మండలంలోని ఒమ్మంగి గ్రామానికి చెందిన మొండి వినయ్ శివశంకర్ (13) ఆదివారం సాయంత్రం ఇంటి నుంచి బయటకు వెళ్లిపోయాడు. కుటుంబ సభ్యులు చుట్టుపక్కల, బంధువుల ఇళ్ల వద్ద విచారించినా అతని ఆచూకీ లభించలేదు. దీనిపై ప్రత్తిపాడు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్టు ఎస్సై ఎస్.లక్ష్మీకాంతం తెలిపారు. కాగా రాచపల్లి గ్రామంలోని ఉల్లింకల చెరువులో సోమవారం ఆ బాలుడు శవమై తేలాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రత్తిపాడు కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌కు తరలించారు. ఏడో తరగతి చదువుతున్న శివశంకర్ స్నేహితులతో కలసి ఈతకు వెళ్లినట్టు తెలిసిందని, దీనిపై సమగ్ర దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తెలిపారు.



చెరువు నుంచి బాలుడు మృతదేహాన్ని తీసుకువస్తున్న దృశ్యం



మొండి వినయ్ శివశంకర్ (ఫైల్)

హాకీలో ఫైనల్స్‌కు చేరిన జిల్లా జట్లు

నాగమల్లితోట జంక్షన్ (కాకినాడ సిటీ): కడప జిల్లా పలివెందులలో జరుగుతున్న పాఠశాల క్రీడా సమాఖ్య అండర్-19 హాకీ పోటీల్లో జిల్లా బాల బాలికల జట్లు ప్రతిభను కనబరిచి ఫైనల్స్‌కు చేరుకున్నాయని హాకీ కోచ్ రవిరాజు సోమవారం తెలిపారు. బాలుర జట్టు విశాఖ జట్టుపై గెలుపొంది, బాలికల జట్టు కడప జట్టుపై విజయం సాధించి ఫైనల్స్‌కు చేరుకున్నాయన్నారు. దీంతో వరుసగా మూడో సంవత్సరం ఫైనల్స్‌కు చేరి హ్యాట్రిక్ సాధించాయని తెలిపారు. ఇరు జట్లు ఫైనల్స్‌లో ప్రతిభను చూపి చాంపియన్ షిప్‌ను సాధిస్తాయనే ఆశాభావం వ్యక్తం చేశారు.

జాతీయ స్థాయి రెజ్లింగ్ పోటీలకు ఎంపిక

యానాం: మధ్యప్రదేశ్‌లోని ఉజ్జయినిలో జరిగిన జాతీయ రెజ్లింగ్ చాంపియన్‌షిప్ పోటీలకు యానాం యువకుడు అడపా సంపత్‌కుమార్ ఎంపికయ్యారు. డిసెంబర్ 15 నుంచి 18 వరకు జరిగే జాతీయ స్థాయి పోటీల్లో ఆయన పుదుచ్చేరికి ప్రాతినిధ్యం వహించనున్నారు. ఇటీవల పుదుచ్చేరి 8వ రాష్ట్ర స్థాయి రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్-2026లో సంపత్‌కుమార్ స్వర్ణపతకం సాధించారు. అదేవిధంగా సీనియర్ విభాగం 72 కిలోల విభాగంలో ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకుని జాతీయ పోటీలకు అర్హత పొందారు. యునైటెడ్ పుదుచ్చేరి అమెచ్యూర్ రెజ్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నవంబర్ 14, 15 తేదీల్లో ఉప్పళంలో రాజీవ్‌గాంధీ ఇండోర్ స్టేడియంలో జరిగిన పోటీల్లో స్వర్ణపతకం సాధించారు.

రత్నగిరిపై భక్తులకు ఊరట

సాక్షి ఎఫెక్ట్

అన్నవరం: కార్తిక మాసం రద్దీ నేపథ్యంలో రత్నగిరిపై సరైన ఏర్పాట్లు చేయకపోవడంతో భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. దీనిపై 'సాక్షి' దినపత్రికలో 'ఇవేం కష్టాలు దేవుడా' అనే శీర్షికన వచ్చిన కథనానికి దేవస్థానం అధికారులు స్పందించారు. దీంతో సోమవారం స్వామివారి దర్శనానికి నుంచి క్యూలో వేచియున్న భక్తులకు పలుచోట్ల మంచినీటి క్యాన్లు ఏర్పాటు చేశారు. అదే విధంగా రథపాత్‌లోని క్యూ, ఆలయ ప్రాంగణంలో భక్తుల వద్దకు మొబైల్ క్యాన్ల ద్వారా మంచినీరు సరఫరా చేశారు. అదే విధంగా క్యూలో ఫ్యాన్లకు మరమ్మతులు చేయించారు.



ఆలయ ప్రాంగణంలో మొబైల్ వాటర్ క్యాన్ల ద్వారా భక్తులకు తాగునీరు సరఫరా

రిమాండ్ ఖైదీ మృతి



దుర్గా మల్లేశ్వర రావు (పాత చిత్రం)

కాకినాడ క్రైం: తాళ్లరేవు మండలంలో ఇటీవల సంచలనం సృష్టించిన సంగాడి కామేష్‌వర్మ హత్య కేసులో రిమాండ్ ఖైదీగా ఉన్న సంగాడి దుర్గా మల్లేశ్వరరావు (18) చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి మృతి చెందాడు. కాకినాడ వనటౌన్ పోలీసులు సోమవారం తెలిపిన వివరాల ప్రకారం.. తాళ్లరేవు మండలం కోరంగి పంచాయతీ పెదబొడ్డు వెంకటాయపాలేనికి చెందిన కామేష్‌వర్మ, పాలెపు సతీష్, పినపోతు కేశవ, దుర్గా మల్లేశ్వరరావు స్నేహితులు. గ్రామంలో జరిగిన నో దొంగతనం కేసులో వీరు నిందితులు. జైలు నుంచి బెయిల్‌పై వచ్చిన వారిలో కామేష్‌వర్మ గత నెల 28 నుంచి కనిపించకుండా పోయి, సీతారామపురం ఇసుక ర్యాంపు సమీపాన ఆత్రేయ గోదావరిలో శవమై తేలాడు. అతడి మృతికి స్నేహితులే కారణమంటూ పలువురు వారిపై మూకుమ్మడి దాడి చేశారు. ఈ దాడిలో పాలెపు సతీష్, పినపోతు కేశవ తీవ్రంగా గాయపడి, కాకినాడ ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. మరో యువకుడు సంగాడి దుర్గామల్లేశ్వరరావు గ్రామస్తుల కళ్లుగప్పి పరారై, ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు సమాచారం. కేసు దర్యాప్తులో భాగంగా కాకినాడ రూరల్ సీఐ చైతన్యకృష్ణ ఆధ్వర్యాన కోరంగి ఎస్సై పి.సత్యనారాయణ ఈ నెల 14న మల్లేశ్వరరావును అరెస్టు చేసి, రిమాండుకు తరలించారు. కాగా, అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ అతడు మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు.

రాష్ట్ర స్థాయి బిలియర్డ్స్, స్నూకర్స్ టోర్నీ ప్రారంభం

కాకినాడ టౌన్ హాల్‌లో స్నూకర్స్ పోటీలు ప్రారంభిస్తున్న సుబ్రహ్మణ్యేశ్వరరావు

నాగమల్లితోట జంక్షన్ (కాకినాడ సిటీ): మానసికోల్లాసానికి క్రీడలు దోహదపడతాయని కాకినాడ లిటరరీ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు డీవీఎన్ రాజు అన్నారు. సోమవారం కాకినాడ టౌన్ హాల్‌లో లిటరరీ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి బిలియర్డ్స్, స్నూకర్స్ పోటీలు ప్రారంభమయ్యాయి. ఆంధ్రప్రదేశ్ క్యూ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి పోటీలకు 140 మంది హాజరయ్యారు. టోర్నమెంట్‌లో ప్రతిభ కనబరిచిన వారు రాష్ట్రస్థాయి ర్యాంకింగ్ సాధించే అవకాశం ఉందని టోర్నమెంట్ కమిటీ అధ్యక్షుడు ఆనంద్ తెలిపారు. మొదటి రెండు స్థానాలు సాధించిన వారు డిసెంబరు 20 నుంచి బెంగళూరులో జరగనున్న జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధిస్తారన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి సుబ్రహ్మణ్యేశ్వరరావు, జాయింట్‌సెక్రటరీ స్వామి నాయుడు, కోశాధికారి ఎన్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

చెక్కు బౌన్స్ కేసులో జైలు

ప్రత్తిపాడు: చెక్ బౌన్స్ కేసులో నిందితునికి ఆరు నెలల జైలు శిక్షతో పాటు ఫిర్యాదుదారునికి రూ.6 లక్షల నష్ట పరిహారం చెల్లించాలని ప్రత్తిపాడు జ్యూడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు సోమవారం తీర్పునిచ్చింది. వివరాలు ఇలా ఉన్నాయి. ప్రత్తిపాడు గ్రామానికి చెందిన సత్యడ జానకీదేవి ఓ కేసులో నక్కా సింహాచలానికి చెక్కు అందజేశారు. ఆ చెక్కు బౌన్స్ కావడంతో 2018లో కోర్టును ఆశ్రయించారు. జానకీదేవి రూ.6 లక్షల నష్ట పరిహారాన్ని నక్కా సింహాచలానికి చెల్లించాలని తీర్పునిస్తూ, అలాగే ముద్దాయి జానకీదేవికి ఆరు నెలల జైలు శిక్ష విధించారు.

19న జిల్లా స్థాయి పారా క్రీడలు

నాగమల్లితోట జంక్షన్ (కాకినాడ సిటీ): అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 19న కాకినాడ జిల్లా క్రీడా మైదానంలో క్రీడాప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి పారా క్రీడలు నిర్వహిస్తున్నట్లు జిల్లా క్రీడాభివృద్ధి అధికారి వి.సతీష్‌కుమార్ సోమవారం తెలిపారు. 13 ఏళ్ల పైబడిన విభిన్న ప్రతిభావంతులు ఈ పోటీలో పాల్గొనవచ్చన్నారు. పారా అథ్లెటిక్స్, పారా బ్యాడ్మింటన్, వీల్ చైర్ ఫెన్సింగ్, పారా తైక్వాండో, పారా టేబుల్ టెన్నిస్ పోటీలు జరుగుతాయని తెలిపారు. విభిన్న ప్రతిభావంతులు ఆధార్, వయసు ధ్రువీకరణ పత్రాలతో ఆ రోజు ఉదయం 9 గంటలకు డీఎస్ఏ మైదానానికి రావాలని ఆయన కోరారు.

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిష్టర్డు కార్యాలయం: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032

జోనల్ ఆఫీస్ : శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, డి.నెం.6-12-5/1, 2ఏ అంతస్తు, ఓరుగంటివారి వీధి, ఇన్నీస్‌పేట, కోటిపల్లి బస్‌స్టాండ్ ఎదురు, రాజమహేంద్రవరం-533101.

భౌతిక స్వాధీనత ప్రకటన రూలు 8(1) ప్రకారం (SARFAESI చట్టం యొక్క 13(4) సెక్షన్ క్రింద స్థిరాస్తి భౌతిక స్వాధీనం కొరకు)

రిఫరెన్స్: లోన్ అకౌంట్ నెం. RVPLMTF2208300001

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (యాక్ట్ 54 ఆఫ్ 2002) ప్రకారం **మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** ("శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్" ఎన్‌సిఎల్‌టి, ది.09-11-2022 నాటి సి.పి నెం.69-76 ఆఫ్ 2022, చెన్నై వారి ఉత్తర్వుల ప్రకారం 'శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్' లో విలీనమైనది. తదనంతరం కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వశాఖ క్రింద ఉన్న కంపెనీల రిజిస్ట్రార్ ధృవీకరించిన "పేరు మార్పు మేరకు జరిగిన ఇన్‌కార్పొరేషన్ సర్టిఫికెట్" ప్రకారం ది.30-11-2022 నుండి అమలులోకి వచ్చేలా మెస్సర్స్ శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ పేరును **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా మార్చబడినది.)** యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారుడు సదరు చట్టంలోని సెక్షన్ 13(12)కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 నందలి రూలు 3 ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ **ఋణగ్రహీతలు: 1) పదాల సుచరిత, తండ్రి: శ్రీనివాసరెడ్డి,** శ్రీ లావణ్య టింబర్ డిపో & సామిల్, డి.నెం.1-93, రామాలయం వీధి, రావులపాడు, రావులపాలెం-533288, తూర్పు గోదావరి జిల్లా. **2) పదాల శ్రీనివాసరెడ్డి, తండ్రి: వీర వెంకట సత్యనారాయణరెడ్డి,** శ్రీ లావణ్య టింబర్ డిపో & సామిల్, డి.నెం.1-93, రామాలయం వీధి, రావులపాడు, రావులపాలెం-533288, తూర్పు గోదావరి జిల్లా. **3) మల్లిడి రవీంద్ర భూపతి రెడ్డి, తండ్రి : లక్ష్మీ నారాయణరెడ్డి,** డి.నెం.2-98, పదాలవారి వీధి, రావులపాలెం-533238, తూర్పు గోదావరి జిల్లా, వారు **లోన్ అగ్రిమెంట్ నెం. RVPLMTF2208300001 గానూ ది. 29-02-2024 నాటికి** బకాయిసొమ్ము **రూ.32,35,403/- (అక్షరాల ముప్పైరెండు లక్షల ముప్పైఐదు వేల నాలుగు వందల మూడు రూపాయలు మాత్రము) మరియు కాంట్రాక్చువల్ రేటు ప్రకారం తదుపరి జమకూడు వడ్డీ మరియు ఇతర ఖర్చులు** నోటీసు అందిన 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **ది.29-02-2024 న డిమాండ్ నోటీసు జారీచేయడమైనది.**

బకాయిసొమ్ము చెల్లించడంలో ఋణగ్రహీతలు విఫలమైనందున సదరు చట్టంలోని సెక్షన్ 13(4) తో అనుబంధమైన సదరు రూల్స్ నందలి రూలు 8 ప్రకారం సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ పేర్కొన్న ఆస్తిని (అనగా ఖాళీ భూములు) **ది.11 నవంబర్ 2026న స్వాధీనం చేసుకోవడమైనదని** ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేయడమైనది.

సదరు ఆస్తికి సంబంధించి ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా **లోన్ అగ్రిమెంట్ నెం. RVPLMTF2208300001 గానూ ది.29-02-2024 నాటికి** బకాయిసొమ్ము **రూ.32,35,403/- (అక్షరాల ముప్పైరెండు లక్షల ముప్పైఐదు వేల నాలుగు వందల మూడు రూపాయలు మాత్రము) మరియు కాంట్రాక్చువల్ రేటు ప్రకారం తదుపరి జమకూడు వడ్డీ మరియు ఇతర ఖర్చులు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** వారి ఛార్జీకి లోబడి ఉంటాయని ఇందుమూలముగా ముఖ్యముగా ఋణగ్రహీతలు/హామీదారులు/తనఖాదారులను మరియు సాధారణ ప్రజానీకాన్ని హెచ్చరించడమైనది.

స్థిరాస్తుల వివరములు

లోన్ అగ్రిమెంట్ నెం. RVPLMTF2208300001 - సర్వవరం సబ్ రిజిస్ట్రార్ లోని దస్తావేజు **నెం.3736/2022** ప్రకారం పదాల సుచరిత గారికి చెందిన తనఖాఉంచబడిన ఆస్తి వివరములు: కాకినాడ జిల్లా, పూర్వం కాకినాడ సబ్ జిల్లా, ప్రస్తుతం సర్వవరం సబ్ జిల్లా, కాకినాడ రూరల్ మండలం, పూర్వం వాకలపూడి గ్రామపంచాయతీ, ప్రస్తుతం వలసపాకల గ్రామపంచాయతీ మరియు గ్రామము అకౌంట్స్ జిరాయతీ మెట్ట భూమి ఆర్.యస్.నెం.77/2 లోని భూమిని ఇళ్ళ ప్లాట్లుగా అభివృద్ధి చేసిన తరువాత మరియు గ్రామపంచాయతీ అప్రూవల్ కాబడిన ది.21-01-1985 నాటి యల్.పి. నెం.1/85 ప్రకారం అందులో సమీప డి.నెం.2-24 లోని ప్లాట్ నెం.49 కి చెందిన 275 చ.గ.ల విస్తీర్ణములో పడమర భాగములోని 91.66 చ.గ.లు లేదా 76.63 చ.మీ.ల విస్తీర్ణముగల ఖాళీ స్థలమునకు సంబంధించిన ఆస్తి. **దీనికి హద్దులు: తూర్పు:** ద్వారంపూడి సాయి కుమారికి గిఫ్ట్‌గా ఇచ్చిన మిగిలిన స్థలము -55 అ.లు లేదా 16.71 మీ.లు, **దక్షిణం:** 33 అ.ల వెడల్పుగల రోడ్డు -15 అ.లు లేదా 04.57 మీ.లు, **పడమర:** ప్లాట్ నెం.48 లోని స్థలము -55 అ.లు లేదా 16.71 మీ.లు, **ఉత్తరం:** ప్లాట్ నెం.36 లోని స్థలము -15 అ.లు లేదా 04.57 మీ.లు.

తేదీ : 11-11-2026 సం/- అధీకృత అధికారి,
ప్రదేశం : రాజమహేంద్రవరం. శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిష్టర్డు కార్యాలయం: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032

జోనల్ ఆఫీస్ : శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, డి.నెం.20-1-10/8, 2ఏ అంతస్తు, సూపర్‌బజార్ కాంప్లెక్స్, మెయిన్ రోడ్డు, కాకినాడ-533001.

భౌతిక స్వాధీనత ప్రకటన రూలు 8(1) ప్రకారం (SARFAESI చట్టం యొక్క 13(4) సెక్షన్ క్రింద స్థిరాస్తి భౌతిక స్వాధీనం కొరకు)

రిఫరెన్స్: లోన్ అకౌంట్ నెం. KKNDATF1602260012

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (యాక్ట్ 54 ఆఫ్ 2002) ప్రకారం **మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** (ఇందుమూలముగా తెలియజేయునదేమనగా "శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్" ఎన్‌సిఎల్‌టి, చెన్నై వారి ఉత్తర్వుల ప్రకారం 'శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్" లో విలీనమైనది. తర్వాత 30-11-2022 తేదీ నాటి పేరు మార్పును అనుసరించి ఇన్ కార్పొరేషన్ సర్టిఫికెట్ ద్వారా 30-11-2022 నుండి వర్తింపుతో 'శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్' యొక్క పేరు "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్" గా మార్చబడినది) యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారుడు సదరు చట్టంలోని సెక్షన్ 13(12)కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 నందలి రూలు 3 ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ **1) కొత్తూరు కాశీ ఈశ్వరుడు,** తండ్రి: నరెల్లు, సత్య ఎంటర్‌ప్రైజెస్ బిజినెస్ (అక్వా కల్చర్ ప్రొడక్షన్స్), డి.నెం. 4-204, పటవల గ్రామం- 533461, తాళ్లరేవు మండలం, తూర్పుగోదావరి జిల్లా. **2) కొత్తూరు లోవ కుమారి,** భర్త: కాశీ ఈశ్వరుడు, డి.నెం. 4-204, పటవల గ్రామం-533461, తాళ్లరేవు మండలం, తూర్పుగోదావరి జిల్లా. **3 యాళ్ళ శ్రీనివాస్,** తండ్రి: లోవరాజు, భవాని ఫ్లోర్ అండ్ ఆయిల్ మిల్ బిజినెస్, డి.నెం. 5-291, వెలంపేట, అన్నవరం-533406, తూర్పుగోదావరి జిల్లా, ప్రస్తుతం కాకినాడ జిల్లా. వారు **లోన్ అగ్రిమెంట్ నెం. KKNDATF1602260012 గానూ ది.28.02.2025 నాటికి చెల్లించవలసిన** బకాయిసొమ్ము **రూ.33,28,482/- (అక్షరాల ముప్పై మూడు లక్షల ఇరవై ఎనిమిది వేల నాలుగు వందల ఎనభై రెండు రూపాయలు మాత్ర